# అణువంతైనా మారతారా..!!




కవర్ స్టోరీ

జీవిత లక్ష్యాలు చేరాలంటే...
కండల్ని కరిగించాల్సిన పని లేదు...
కొండల్ని పిండి చేయాల్సిన అవసరమూ లేదు...
సినిమాల్లో చెప్పినట్టు ఆశయాన్నే శ్వాసించాలన్న నియమమూ లేదు.
నిన్నటి కన్నా మిన్నగా తయారవ్వడం నిజంగా చిటికెలో పనే! అలవాటుగా చేసే ఆలోచనల్లో వీసమెత్తు మార్పు తీసుకురాగలిగితే ఏడాది తిరిగేసరికి మీసం మెలేయొచ్చు. ఏండ్ల తరబడి మస్తిష్కంలో మసులుతున్న రొడ్డకొట్టుడు దృక్పథంలో అణువంత మార్పు తీసుకురాగలిగితే.. ప్రతిక్షణాన్ని సలక్షణంగా మార్చుకోవచ్చు. చూసే కోణం.. చేసే పని.. వేసే అడుగు.. అన్నిటా చిన్న మార్పునకు, చిట్టి అలవాటుకు చోటిస్తే మీరే విన్నర్ అంటున్నది ప్రఖ్యాత అమెరికన్ రచయిత జేమ్స్ క్లియర్ రాసిన 'అటామిక్ హ్యాబిట్స్' పుస్తకం. సెకండ్ల ముల్లు మార్పుతోనే కదా కొత్త సంవత్సరం మొదలైంది. మారడానికి ఇంతకన్నా సుముహూర్తం ఏం కావాలి. చిన్నగా మారదాం.. పెద్దగా ఎదుగుదాం..!


... లక్ష్మీహరిత ఇంద్రగంటి